అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 05 జూన్ 2025 పేజీలు : 04

# రాష్ట్ర మంత్రి పదవిలోకి నన్ను తెచ్చిన ధర్మవరం ప్రజలకు కృతజ్ఞతలు...!

- ధర్మవరం నా కుటుంబం - మీ సమస్యే నా సమస్య...!
- ప్రజల నమ్మకానికి తగిన నాయకుడిగా నిరంతరం కృషి చేస్తా: మంత్రి సత్య కుమార్ యాదవ్.

**ధర్మవరం,జూన్4(ప్రభాతవార్త)**
రాష్ట్ర గతిని మార్చిన చారిత్రాత్మక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన ఎన్డీయే (భాజపా, తెలుగుదేశం, జనసేన) కూటమి ప్రభుత్వం నేటికి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. ఈ శుభ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యుడు సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 4, 2024 – ప్రజాస్వామ్యాన్ని కాపాడిన శుభదినం అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల అరాచక పాలనకు, అవినీతి కి, అక్రమ ఆచరణలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు జూన్ 4న 2024 ఓ చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. అది కేవలం ఓటు వేయడమే కాదు – అది ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన ప్రజల ఉద్యమం. 1977లో ఎమర్జెన్సీ వ్యతిరేకంగా దేశ ప్రజలు ఎలా గళమెత్తారో, రాష్ట్ర ప్రజలు కూడ జగన్ రెడ్డి అక్రమ పాలనకు వ్యతిరేకంగా అలానే తిరగబడ్డారు. అదే శక్తివంతమైన ప్రజా తీర్పు మన రాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచి అయిందన్నారు. జగన్ రెడ్డి వ్యాఖ్యలు – ప్రజలను అవమానించే ప్రయత్నంమన్నారు. అలాంటి పవిత్ర దినాన్ని జగన్ రెడ్డి వెన్నుపోటు రోజుగా గుర్తించడమంటే రాష్ట్ర ప్రజల తీర్పును తక్కువ చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనన్నారు. తెనాలిలో రౌడీ షీటర్లకు మద్దతు ప్రకటించడం ద్వారా తాను మారలేదని, తన అహంకారపు వైఖరి కొనసాగుతోందని ప్రకటించాడని ప్రజలు దీన్ని గమనించాలన్నారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఒకదానివెనుక ఒకటి అడుగులు వేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తోందన్నారు.


మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫైల్ ఫోటో

రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కేంద్రంలో ఉన్న ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా తనను ధర్మవరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా నిలబెట్టిన ప్రజలందరికీ తన జీవితాంత కృతజ్ఞతలు తెలియజేశారు . ప్రజల ఆదరణకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని. ధర్మవరం నా కుటుంబం. మీ సమస్యే నా సమస్యగా, మీ అభివృద్ధే నా లక్ష్యంగా. ప్రజల ఆశయాలకు న్యాయం చేసేలా, ప్రజలు నమ్మిన మార్గంలో నిబద్ధతతో పనిచేస్తున్నానన్నారు. ఈ విజయగాథలో ప్రజలు భాగస్వాములు కావడం నాకు గర్వకారణం అని చెప్పారు.

# అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ రైలు ప్రారంభం

- జెండా ఊపి ప్రారంభించిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా - అనంతపురం రైల్వేస్టేషన్ నుండి ప్రసన్నాయనపల్లి స్టేషన్ వరకు రైలులో ప్రయాణించిన ఎంపి, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు





రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే అధికారులు, కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త**
అనంతపురం రైల్వేస్టేషన్‌లో బుధవారం అనంతపురం కె.ఎస్.ఆర్ బెంగళూరు (రైలు నెం. 66560 అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ) రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైలును ప్రారంభించి అనంతపురం రైల్వే స్టేషన్ నుండి ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపి, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుండి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్వినివైష్ణవ్, వి.సోమన్న సహకారంతో అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామని, ఇందుకు చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో ఈ రైలు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నుండి బెంగళూరు వెళ్లేదని, వెస్ట్రన్ రైల్వే ఆధ్వర్యంలో వున్న పుట్టపర్తి బెంగుళూరు నుండి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుండి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి వుందన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా ప్రస్తుతం 12 బోగిలతో అనంతపురం నుండి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని, ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్రం గుంతకల్లు డివిజన్‌కు 500కోట్ల రూపాయలను కేటాయించారని, అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనుల ను 50 కోట్ల రూపాయలతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం మీదుగా విజయవాడ నుండి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుండి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, యశ్వంతపూర్ నుండి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుండి మచిలీపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ యాడికి మండలం రాయలచెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుండి లాతూర్ రోడ్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, యశ్వంతపూర్ నుండి బీదర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. గతంలో రాయితీపై వెళుతున్న జర్నలిస్టు పాసులను కరోనా సమయంలో రైల్వే అధికారులు రద్దు చేశారని తిరిగి మరలా రాయితీ మీద జర్నలిస్టులు ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించాలని పలువురు జర్నలిస్టులు ఎంపి, ఎమ్మెల్యేలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెవెల్ మురళి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రవికాంత్, రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డిజిఎం ఉదయ్‌నాథ్, రైల్వే సీనియర్ డిజిఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డిఇఇ, టిఆర్‌డి సుదర్శన్‌రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్‌కుమార్, స్టేషన్ ఎస్‌సి ఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపాలనలో వెన్నుపోటు ఖాయం

- ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయిస్తాం - వెన్నుపోటు దినం నిరసనలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత




కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షులు అనంత, నేతలు, ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపిశ్రేణులు

**అనంతపురం సిటీ, జూన్ 4 ప్రభాతవార్త**
రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉంటే ప్రజలకు వెన్నుపోటు కాయమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నగరంలో వెన్నుపోటు ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. నగరంలోని పాతూరు చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీనిర్వహించారు. వైసిపిజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీంలతోపాటు పార్టీ నేతలతో కలిసి వెళ్లి అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల హామీలో సూపర్‌సిక్స్‌తోపాటు 143 హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. ఏడాదిగా సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టి అమరావతి అభివృద్ధి మాత్రమే చేపడుతున్నారని విమర్శించారు. ఏడాదికూటమి పాలనలో రాష్ట్రంలో దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసులు అధికమయ్యాయని ఆరోపించారు. ప్రజాసమస్యలను ప్రస్తావించిన ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినా, హామీలను ప్రశ్నించినా అక్రమ కేసులు పెడుతూ బయోత్పాతాన్ని సృష్టించు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగానికి పెద్ద పీట వేస్తున్నారని పోలీసులు కూడా అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతూ అక్రమ కేసులు, వేదింపులలో భాగస్వామ్యం అవుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మెడలు వంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజల పక్షాన పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోకుండా కక్ష సాధింపులకే కూటమి ప్రభుత్వం పరిమితమైందని విమర్శించారు. వైఎస్.జగన్ సుపరిపాలన, సంక్షేమ పాలనను అందించి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంగా తీసుకెళ్తే నేడు ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. ప్రజల తరుపున ప్రజా సమస్యలపై వైసిపి పోరాడుతూనేఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ నేతలు బిసి రమేష్‌గౌడ్, మహాలక్ష్మిశ్రీనివాస్, అనంత చంద్రారెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, సాకే చంద్ర, సైఫుల్లా బేగ్, ఓబిరెడ్డి, మారుతీనాయుడు, నరసింహులు, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, వాగన్న, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, సంపంగి రాము, రిజ్వాన్, రమణారెడ్డి, హుస్సేన్, రామయ్య, మహిళా నేతలు శ్రీదేవి, కృష్ణవేణి, భూమిరెడ్డి జాహ్నవిలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్పోరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం

జగన్ను విమర్శించే అర్హత మంత్రి సవితకు లేదు

వెన్నుపోటు దినం కార్యక్రమంలో ధ్వజమెత్తిన వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

**పెనుకొండ జూన్ 4 ప్రభాతవార్త**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గెలిచి ఏడాది కాలం పూర్తయినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుపరచలేదని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ధ్వజమెత్తారు పట్టణంలో బుధవారం వైసీపీ పార్టీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో అమె ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సూపర్ సిక్స్ పథకాలు హామీ ఇచ్చిందన్నారు అందులో చాలా పథకాలు ఏడాది కాలం పూర్తయిన అమలుపరచలేదన్నారు వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసిందన్నారు స్థానికంగా ఉన్న మంత్రి సవిత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు పెనుగొండ నియోజకవర్గం లో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సవిత బీసీలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నపథకం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. అభివృద్ధిపై బహిరంగచర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులను కార్యకర్తలను వేధించేందుకు సమయం కేటాయిస్తున్నారన్నారు ప్రజల సంక్షేమం అభివృద్ధి మరిచిపోయారన్నారు. వైసిపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలకు భయపడ అవసరం లేదన్నారు అన్నివేళలా తాను కార్యకర్తలకు అండగా ఉంటానన్నారుభారీ ర్యాలీపట్టణంలో వెన్నుపోటు దినం సందర్భంగా భారీ ర్యాలీ వైసీపీ పార్టీ చేపట్టింది పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు . ర్యాలీ లోకార్యకర్తలు పెద్ద ఎత్తున వైసీపీ జెండాలు ప్రదర్శించారు ముఖ్యమంత్రి డౌన్ డౌన్ కూటమి ప్రభుత్వం నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం చేరుకున్న నాయకులు ఆర్డీఓ కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారి గిరిధర్ కు వినతి పత్రం సమర్పించారు కార్యక్రమాలలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ వైసిపి సీనియర్ నాయకులు చరణ్ రెడ్డి జయశంకర్ రెడ్డి ప్రకాశ్ రెడ్డి పెనుకొండ మండల కన్వీనర్ కురబవాండ్లపల్లి చెన్నకేశవులు నియోజకవర్గ పరిధిలోని పెనుకొండ రొద్దం సోమందేపల్లి పరిగి గోరంట్ల మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ర్యాలీగా వెళుతున్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,వైసీపీ నాయకులు

# సూపర్6 పథకాలు వెంటనే అమలు చేయాలి
# వెన్నుపోటు దినం భారీ ర్యాలీలో దీపిక





ర్యాలీ చేస్తున్న దృశ్యం , రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా

**హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలోవిఫలమై ప్రజలకువెన్నుపోటు పొడిచిందని ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హిందూపురంలో వైసీపీ భారీ ర్యాలీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించాలని అధిష్టానం పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి నేతృత్వంలో బుధవారం పట్టణ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను సూచిస్తూ ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం చేరుకొని ధర్నాకు దిగారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. తదుపరి దీపిక మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్6 పథకాలతో ఆంధ్రరాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిందనే ఎందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది గడిచినా సూపర్ 6 పథకాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ మొదలగునవి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌలూరు మధుమతి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అనుబంధ విభాగ నాయకులు, మండల కన్వీనర్లు, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగం నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జేసీతో కలసి నా మీద ఎస్పీ కుట్ర

- అనంతపురం జిల్లా ఎస్పీపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఘాటు వ్యాఖ్యలు- జేసీ ప్రభాకర్‌రెడ్డితో ఎస్పీ లబ్ధిపొందుతున్నారని విమర్శ- తన గృహనిర్బంధంపై స్పందించిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే

**తాడిపత్రి, జూనన 4, ప్రభాతవార్త:**
తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డితో కలిసి అనంతపురం జిల్లా ఎస్పీ తనపై కుట్రపన్నుతున్నాడని తాడిపత్రి తాజా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం ఘాటుగా వ్యాఖ్యానించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న తనను తన స్వగ్రామంలోని తిమ్మంపల్లిలో స్వగృహంలో పోలీసులు నిర్బంధించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రికి వెళ్లడానికి ఎస్పీ అనుమతించకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. జిల్లాలో ఎక్కడో హత్యలు జరిగినా, కుప్పంలో మహానాడు జరిగినా వాటిని సాకుగా చూపి తనకు బందో బస్తు ఇవ్వలేమంటూ తన తాడిపత్రి పర్యటనను ఎస్పీ వాయిదా వేస్తున్నారని, వీటన్నింటినీ పరిశీలిస్తే ఎస్పీ జేసీతో కుమ్మక్కయ్యారనే దానికి బలం చేకూరుతోందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆయన సూచనల మేరకే తాను హైకోర్టును ఆశ్రయించి తాడిపత్రిలో ప్రవేశించడానికి అనుమతి తెచ్చుకున్నానని, అప్పటి నుంచి పొంతనలేని సమాధానాలు చెబుతూ తనపై ఆంక్షలు విధిస్తున్నారని ఎస్పీపై విమర్శలు గుప్పించారు. తన ప్రవేశాన్ని అడ్డుకుంటున్న ఎస్పీ తీరును చూస్తుంటే తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలకు, అసాంఘిక చర్యలకు ఆయనే పరోక్షంగా సహకరిస్తున్నట్లు అనిపిస్తోందని పెద్దారెడ్డి ఆరోపించారు. తమను ధిక్కరించి ఎస్పీ ముందుకు పోలేదని జేసీ కుటుంబం చెబుతోందంటే ఎస్పీకి వారు అన్నీ సమకూరుస్తున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. తాడిపత్రిలో బాధితులు ఫిర్యాదులు చేస్తున్నా కేసులు కూడా నమోదు చేయడం లేదని, ఇక వైకాపా కార్యకర్తలు, సానుభూతి పరులు ఫిర్యాదులు చేస్తే పట్టించుకునే నాథుడే కరవయ్యారని, వీటన్నింటికీ ఎస్పీనే బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. వెన్ను పోటు దినం సందర్భంగా జిల్లాలో ఎక్కడా వైకాపా మాజీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం జరగలేదని, నన్ను మాత్రమే గృహనిర్బంధం చేయడంలో ఆంతర్యమేమిటో ఎస్పీనే చెప్పాలని ఆయన డిమాండు చేశారు. తాడిపత్రికి నన్ను ఎప్పుడు అనుమతిస్తారని, హైకోర్టు ఆదేశాలను ఎప్పుడు గౌరవిస్తారని ఆయన ఎస్పీని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న యల్లనూరు, పుట్లూరు తదితర మండలాల్లో ఎస్పీతోనే కక్షపూరిత వాతావరణం ఏర్పడుతోందని పెద్దారెడ్డి ఆరోపించారు.


పోలీసులు అడ్డుకోవడంతో వెనుదిరిగి వెళుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి


మీడియాతో మాట్లాడుతున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

# ఆర్‌డిటి సంస్థను రక్షించుకోకపోతే అనంతపురం జిల్లా పేదరికనికి భారీ నష్టం

- బెలుగుప్ప మండలం గొంచితండా నుంచి మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర - అడుగడుగునా ఆంక్షలు పెట్టిన పోలీసులు.. ఉద్రిక్త పరిస్థితులు - పాల్గొన్న వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




బ్రాహ్మణ పల్లి తాండాలో మాజీ ఎంపి తలారి రంగయ్య పాదయాత్ర, పోలీసులు అడ్డకిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప/ కళ్యాణదుర్గం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్‌డిటి అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలు పైగా పేదరికంపై యుద్ధం ప్రకటించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసి, అభివృద్ధికిబాటలు వేసిందని, అలాంటిసంస్థకు ఎస్సీఆర్‌ఏనిధులు నిలిపివేయడంపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం అవుతోందని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆర్డీటీ సంస్థను కాపాడుకునే ప్రయత్నంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పాదయాత్ర ద్వారా ప్రజా చైతన్యంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం బెలుగుప్ప మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, గొంచి తాండాలో భారీగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రజల ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా పాదయాత్ర ప్రారంభోత్సవ సమావేశంలో తలారి రంగయ్య మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాకు వరప్రసాధిని అయిన ఆర్డీటీ సంస్థను కాపాడుకోలేకపోతే జిల్లా పేదలే ఎక్కువగా నష్టపోతారని, ప్రభుత్వాలుసైతం చేయలేని అనేక సేవా సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిటిసంస్థ నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, క్రీడలు, మహిళా సంక్షేమ, ఇలా అన్ని రంగాలలో అందిస్తున్న సేవలు ఆగిపోతే జిల్లా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. అందుకే ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా చైతన్యంతో ఆర్డిటి సంస్థను రక్షించుకునే ప్రయత్నంలో భాగంగానే "ఆర్‌డిటి పరిరక్షణ పాదయాత్ర" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం మున్సిపల్ కన్వీనర్ ఈడిగ సుధీర్ మండల కన్వీనర్ గోళ్ళసూరి ఆధ్వర్యంలో తలారి రంగయ్య నాయకత్వంలో భారీ ఎత్తున పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పార్టీ ముఖ్య నేతలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండలానికి చెందిన చిన్నమచ్చన్న, శ్రీనివాసులు శివలింగ, రమేష్, సూరి, తిమ్మరాజు, వెంకటేశులు, అనిల్, సంతోష్ రెడ్డి, బాబు నాయక్, వినోద్ కుమార్ నాయక్, యశోదమ్మ, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 04-06-2025 PM 10:36 Page 1



## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జలసాధన సమితి నాయకులు

హిందూపురం టౌన్ జూన్ 04 ప్రభాతవార్త

రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణా నది నీటిని తరలించే విధంగా కృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హంద్రీనీవా, నగరి తెలుగు గంగా రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 సంవత్సరాలు గడిచిన నేటికీ రిజర్వాయర్లు, కాలువల పనులు పూర్తి చేసి ఒక ఎకరా ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం ఉండగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు చెప్పడం అనాలోచితమైన నిర్ణయం అని అన్నారు. ప్రతి సంవత్సరం వందల టీఎంసీలు కృష్ణానది నీళ్ల సముద్రంలో కలిసిపోతున్నాయని ఈ సంవత్సరం సముద్రంలోకి పోయిన నీటితో 90 లక్షల ఎకరాలకు నీరు పారించవచ్చని అయినా గాలేరు నగరి ప్రాజెక్టుల ద్వారా తగిన నీటిని తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి బనకచర్ల ప్రాజెక్టులను విరమించాలని పోలవరం, అమరావతి ఒక ప్రాంతంలోని అభివృద్ధి కేంద్రీకరించడం ద్వారా రాయలసీమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు, అభివృద్ధి అంటే అమరావతి పోలవరం మాత్రమే కాదని తరతరాలుగా కరువుకు గురవుతున్న రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జలసాధన సమితి నాయకులు చిదంబర రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు కిశోర వికాసం కార్యక్రమం

బ్రహ్మసముద్రం జూన్ 4 ప్రభాతవార్త



కిషోర్ వికాసం కార్యక్రమం దృశ్యం

కిషోర్ బాలికలు నాయకత్వం మరియు సాధికారత" కిషోర్ వికాసం మరియు వేసవి శిక్షణ కార్యక్రమాలలో భాగంగా బ్రహ్మసముద్రం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కాసింబీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమాజంలో కిషోర్ బాలికలకు నాయకత్వ లక్షణాలు మరియు ఏదైనా ఒక మంచి భవిష్యత్తును సాధించగలము అని లక్ష్యం ఉండాలని అలాగే చదువులో బాగా రాణించాలని మరియు ఎక్కువ ఆడంబరాలకు వెళ్లకుండా ఉన్నంతలోనే వాళ్ళు చిన్న చిన్నగా పొదుపు ఎలా చేసుకోవాలి అనే విషయాలు చర్చించడం జరిగింది. మరియు బాలల హక్కులు చట్టాలు గురించి మరియు హెల్ప్ లైన్ నంబర్స్ అదేవిధంగా ఏఎన్ఎం నాగమణి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఆరోగ్యం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి రక్త హీనత రాకుండా ఆకుకూరలు కూరగాయలు వాడాలని అలాగే రక్తహీనత ఉన్న పిల్లలు ఐరన్ టాబ్లెట్ కచ్చితంగా వాడాలని వివరించడం జరిగిందిసమావేశం నందు కిషోర బాలికలు తల్లులు ఏఎన్ఎంనాగమణి అంగన్వాడీ టీచర్స్ సత్యవతి శాంతిఆశ వర్కర్లు మొదలగువారు హాజరు కావడం జరిగింది

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

హిందూపురం జూన్ 4 ప్రభాతవార్త



శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

స్థానిక తెలుగుదేశం పార్టీ పితామహులు, మాజీ ఎమ్మెల్యే సి.సి. వెంకటరాము డు 77వ జన్మదిన వేడుకలు హిందూ పురంలోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఎన్టీ రామారావు హిందూపురం ఎమ్మెల్యేగా, రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రాతినిథ్యం వహించినప్పుడు హిందూపురం ఇన్చార్జిగా సిసి వ్యవహరించారు. అదేవిధంగా ఎన్టీఆర్ ఎంతో అభిమానంతో సీసీ వెంకట రాముడు తన పెద్ద కుమారుడు లాంటివాడు అని ఆప్యాయంగా సంభోదించేవారు. ఆర్ఐసి కార్పొరేషన్ చైర్మన్గా, ఎమ్మెల్యేగా సేవలందించిన సిసికు శుభాకాంక్షలు తెలిపేందుకు చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛం అందించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ లు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, నాయకులు మంగేష్, భాస్కర్, ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, హెచ్ఎన్ రాము, లేపాక్షి జయప్ప, ఆనంద్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు పాత్రికేయులు, అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు అలవాటైన చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశారు...!



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యేకేతిరెడ్డి,కార్యకర్తలు

ధర్మవరం, జూన్ 4(ప్రభాతవార్త)

ఎన్నికలకు ముందు 147 హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని ప్రజలను నమ్మించివాటిని అమలు చేయకుండా చంద్రాబాబు ప్రజలను నిండా మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ప్రజలకు హామీలిచ్చి వాటిని గాలికొదిలేసి చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలకు నిరసనగా బుధవారం వైసీపీ నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ ర్యాలీ కేతిరెడ్డికార్యాలయం నుండికళాజ్యోతిసర్కిల్ మీదుగా పీఆర్టీ వరకు వెళ్లి తిరిగి ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది.ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ.....అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీలను అమలుకు శ్రీకారం చుడుతూ ఏడాదిలోనే 90శాతం అమలు చేసిన ఘనత వైఎస్ ఖిఖిజగన్ఖి అన్నారు. అయితే చంద్రబాబు అధికారం చేపట్టి ఏడాది అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారన్నారు. అంతేకాకుండా ఆరాచకాలను, అన్యాయాలను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు రుచి చూపించారన్నారు. ఈ ర్యాలీలో నాయకులు చందమూరినారాయణరెడ్డి, గుర్రంశీన, చాంద్ బాషా, బాలిరెడ్డి, మాసపల్లిసాయి,రమేశ్ పాల్గొన్నారు.

## అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షత రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

-పాల్గొన్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుండి అమలు చేయనున్న తల్లికి వందనం ఇతరత్రా సంక్షేమ పథకాల అమలు, రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు, పోలవరం తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'

-'యువగళం' పుస్తకంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశంసలు

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు అందిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

జగన్ రాక్షస పాలపై సమర శంఖంలా నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర కొనసాగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. యువగళం పాద యాత్రపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినేట్ సమావేశం సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యుగగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకు కట్టినట్టుగా 'ది వాయిస్ ఆఫ్ పీపుల్' నారా లోకేష్ పేరుతో పుస్తక రూపంలో తేవడం అభినందనీయమని మంత్రి నారా లోకేష్‌ను పయ్యావుల కేశవ్ ప్రశంసించారు.

## 365 రోజుల్లోనే కూటమి పాలన సక్సెస్

- గోరంట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు
- గోరంట్ల దళితవాడలో సంక్రాంతిని తలపించేలా జనసేన ముగ్గుల పోటీలు- ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కుమార్

గోరంట్ల జూన్ 4 ప్రభాతవార్త



ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం.

సుపరిపాలన మొదలై ఏడాది, దుర్మార్గపు పాలన అంతమై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్



బహుమతులు అందజేస్తున్న నాయకులు.

కళ్యాణ్ ఆదేశాల మేరకు గోరంట్ల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించడం జరిగిం ది ఈరోజు గోరం ట్ల పట్టణంలోని స్థానిక దళిత వాడలో సంక్రాంతిని తలపించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు బహుమతులు ఇవ్వడానికి కూటమి నాయకులు జనసేన పెనుకొండ ఇంచార్జి కుమార్. జిల్లా కార్యదర్శి సురేష్.తెలుగుదేశం నాయకులు అశ్వర్థ రెడ్డి. బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ. జనసేన మండల అధ్యక్షుడు సంతోష్.జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు శి వెంకటేష్. నియోజకవర్గం నాయకు లు. గొల్ల అనిల్. బంగారు. మండల నాయకులు రాఘవేంద్ర.నరేష్. శ్రీనివాసులు. గాజుల రమేష్. రామాంజి.కూటమి నాయకులు పాల్గొన్నారు అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు మహిళలకి బహుమతులు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషకరమని ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక విజయాలను సాధించడంతో పాటు రాష్ట్రానికి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంవత్సర కాలంలోనే ప్రజలకి అందడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ను వెన్నుపోటు దినంగా ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించే ప్రభుత్వమని ఈ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉన్నారని వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఇప్పటికైనా ఆయన ప్రవర్తన మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు పోయి 1 సీటుకు పరిమితం అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పండుగల పేరుతో గోమాతను వధించడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే

రాయదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త

హిందూవులు పరమ పవిత్రంగా, దేవతగా, తల్లిగా భావించి గోమాతగా పిలవబడే గోవులను పండుగల పేరుతో వధించడం హిందువుల మనోభావాలను భంగం కలిగించడమేనని విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడం, చట్ట వ్యతిరేకంగా తరలించడం, బహిరంగ ప్రదేశాలలో పశువులను వధించడం లాంటివి చేయకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ రాయదుర్గం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కలిసి వినతి పత్రం అందించారు గోవుల అక్రమ రవాణా లేదా వధించడం లాంటి చర్యలను గమనించినప్పుడు ప్రజలు పోలీసులకు గాని లేదా డయల్ 100 కు గాని లేదా విశ్వ హిందూ పరిషత్ దృష్టికి గాని తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, మాదుగొండే మల్లికార్జున పాల్గొన్నారు.

## పేదలకు మొండిచేయి చూపుతూ రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారు..!

-కేవలం ఏడాదిలోనూ రూ.1.5 లక్షల కోట్లు అప్పులుచేసి ఏంచేశారో చెప్పాలి-మోడీ మోకాళ్లొత్తి రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారో చంద్రబాబు బహిర్గతం చేయాలి-5 టీఎంసీలకు కుదించిన చంద్రబాబుకు హంద్రీనీవా గూర్చి మాట్లాడే అర్హతలేదు-'వెన్నుపోటు దినం'లో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి-ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంవద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ






ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయంవద్ద ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చినహామీమేరకు సంక్షేమ పథకాలు అమలు చేయమంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగూలేదని కుంటి సాకులు చెప్పి పేదలకు మోండిచేయి చూపుతున్న చంద్రబాబు ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే 1.5 లక్షల కోట్ల రూపాయలు అప్పులుతీసుకొచ్చి అడ్డూఅదుపులేకుండా దోచేస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో బుధవారం 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయం వద్దనుండి స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం వరకు వందలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాల యంవద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధికి 2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతామని ప్రభుత్వం చెబుతోందని ఇది దోపిడి చేయడానికేనన్నారు. మొన్నటి జగన్ పాలనను, నేటి చంద్రబాబు పాలనను ప్రజలు బేరీజు వేసుకొంటున్నారని నాడు జగన్ పేదలను ధనవంతులను చేస్తే నేడు చంద్రబాబు మరింత పేదరికంలోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. పేదల బ్యాంకు ఖాతాలు బోసిపోయాయని ఏడాది కాలంలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 2019లో జగన్ అధికారం చేపట్టే సమయంలో రాష్ట్ర ఖజానాలో కేవలం 100 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నా, రెండేళ్ల కరోనా, ఆపై కరువు వచ్చినా ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలుచేసి డీబీటీ కింద 2.5 లక్షల కోట్ల రూపాయలను పేదలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల ద్వారా అందించారన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను సంక్షేమ పథకాల ద్వారా ఆదుకున్నారని వివరించారు. కేవలం ఏడాదిలోపే 1.5 లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు సర్కార్ పింఛన్లు తప్ప అంత డబ్బును ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ఏం చేశారో చెప్పాలన్నారు. ఎప్పుడూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పుకొస్తున్న చంద్రబాబుకు హామీలు ఇచ్చే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ఏడాది కాలంలో మోడీ మోకాళ్లొత్తి రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని వై.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ పేరు వింటేనే కూటమి ప్రభుత్వానికి భయం పట్టుకుందని అందుకే పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఉరవకొండ ప్రాంతంలో పోలీసులు రాజకీయ నాయకుల అవతారం ఎత్తి వైఎస్సార్‌సీపీ నాయకులు టీడీపీలో చేరాలని ఒత్తిడులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలన రాష్ట్రాన్ని ఫ్యాక్షన్, కక్షలవైపు తీసుకెళుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ పోలీసుల ద్వారా తన, తన కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో 3వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని ఏడాదిలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. తమ హయాంలో పట్టణంలో 4వేల ఇళ్లను నిర్మిస్తే ఆ కాలనీలకు పయ్యావుల పేరు పెట్టాలని పంచాయతీలో తీర్మాణం చేయించుకోవడం సిగ్గుచేటని వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. నిరసన అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు ఎంపీపీలు ఎం.నరసింహులు, కరణం పుష్పావతి, రమావత్ దేవిబాయి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రూరల్ అధ్యక్షులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి,మండలసమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, నాయకులు ఎస్.తిప్పయ్య,ఏ.సి.ఎర్రిస్వామి, కె.గోవిందు,ఎం.బసవరాజు,సి.పి.వీరన్న, కరణం భీమరెడ్డి,బైరెడ్డిరామచంద్రారెడ్డి, బి.యోగేంద్రరెడ్డి, మోనాలిసా, మల్లెల జగదీష్, మోపిడి సిద్దప్ప, వడ్ల షేక్షావలి, బి.ఆసీఫ్, ఆమిద్యాల రాజేష్, అమలినేని అనీల్, రాకెట్ల నాగరాజు, వేమయ్య, అంగదాల అంజి, జోగి చిన్నభీమ, మైనుద్దీన్, షమ్ము, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి చంద్రబాబు

-ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలు
-సంక్షేమ పథకాలకు నోచుకొని రాష్ట్ర ప్రజలు
-వైసిపి సీనియర్ నాయకుడు నారాయణస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ నాయకుడు నారాయణస్వామి

లేపాక్షి, జూన్ 4 ప్రభాతవార్త

గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒకటీ నెరవేర్చలేదని వైకాపా సీనియర్ నాయకుడు నారాయణస్వామి పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రమైన లేపాక్షిలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో లేపాక్షి సర్పంచు ఆదినారాయణ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా సీనియర్ నాయకుడు నారాయణస్వామి, జెడ్పిటిసి బానాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నేతలు ప్రజలను మభ్యపెట్టి పలు హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కటి కూడా ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వైకాపా నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి మొదటి సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆ డబ్బులు కూడా ఎంతమందికి పడ్డాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. ఫ్రీ బస్సు పేరుతో ఓట్లను దండుకున్న కూటమి నేతలు ఆ పథకాలు ఎప్పటి నుండి అమలు చేస్తారో ఇప్పటివరకు తెలపకపోవడం బాధాకరమన్నారు. వైకాపా పాలనలో నిత్యావసరాలు డోర్ డెలివరీ చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం నూతన స్టోర్లు ప్రారంభించే విధంగా ప్రారంభ కార్యక్రమాల్లో నాయకులు పాల్గొనడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఏడాది గడిచినా విద్యార్థులకు తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి ఇవ్వలేదన్నారు. 50 సంవత్సరాల నిండిన బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు పెన్షన్ ఇస్తామని ఆ ఊసే లేదని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం వైకాపా ప్రభుత్వం అమలు చేసిన దిశా యాప్ కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పంచాయతీలోను గ్రామ సచివాలయాలు, గ్రామ ఆసుపత్రులు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు జరిగిందన్నారు. సంక్షేమం అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లీలావతి, సర్పంచులు మంజునాథ్, ఎంపిటిసి ఆదినారాయణ, నాయకులు వేణు, శంకరప్ప, ప్రభాకర్‌గౌడ్, తిప్పన్న, పులమతి, ప్రభాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తిలో వెన్నుపోటు దినం

గుత్తి, జూన్ 4 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నేతలు

గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం వెన్నుపోటు దినం నిర్వహించారు. వైసిపి మండల, పట్టణ కన్వీనర్లు గంగరాజు, మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వెన్నుపోటు దినం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనంతా కుట్రలు, కుతంత్రాలే అన్నారు. అనంతరం జై జగన్ అంటూ నినదించి గుంతకల్లుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కన్వీనర్లు గంగరాజు, మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి విశాలాక్షి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బిందె వరలక్ష్మి, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, మున్న, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థలం కేటాయించకపోవడంపై విభిన్న ప్రతిభావంతుల నిరసన

- మండల తహశీల్దార్ కార్యాలయంలోనే సమాఖ్య సమావేశం నిర్వహణ

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త



మండల తహశీల్దార్ కార్యాలయంలో నేలపై బైటాయించిన విభిన్న ప్రతిభావంతుల కరిబసవేశ్వరస్వామి మండల సమైఖ్య ప్రతినిధులు

సమాఖ్య సమావేశాలు జరుపుకోవడానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని దాదాపు 7 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ ప్రదీక్షిణలు చేస్తున్నా తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ కరిబసవేశ్వర స్వామి విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య ప్రతినిధులు బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలోనే సమాఖ్య నెలవారి సమావేశం నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు రాము, సరస్వతి, దేవన్న, అంజినప్ప తదితరులు మాట్లాడుతూ దివ్యాంగులైన తాము తమ సంఘం సమావేశాలు నిర్వహించుకొని చర్చించి హక్కుల సాధన కోసం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి ఎక్కడైనా స్థలం కేటాయించాలని అటు మేజర్ గ్రామ పంచాయతీతోపాటు ఇటు మండల రెవెన్యూ అధికారులకు గత 7 సంవత్సరాలుగా వినతులు అందిస్తూనే ఉన్నా మా గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులవైఖరికి నిరసనగానే ఈరోజు మండల తహశీల్దార్ కార్యాలయంలో సమాఖ్య సమావేశం నిర్వహించుకున్నామన్నారు. సమాఖ్యకు స్థలం కేటాయించే వరకు ఇక్కడే సమావేశాలు నిర్వహించుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు రామన్న, ఈశ్వరప్ప, నాగరత్నమ్మ, గాలెమ్మ, తులసమ్మ, తిరుపతయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రాకు స్థల పరిశీలన చేసిన జెసి అభిషేక్‌కుమార్

లేపాక్షి, జూన్ 4 ప్రబాతవార్త



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న జెసి

లేపాక్షిలో అంతర్జా తీయ యోగా దినోత్స వం నిర్వహించేందుకు అనువైన స్థలాలను జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని ప్రధాన ద్వారానికి తూర్పు పడమర వున్న స్థలాలను పరిశీలించారు. ఆలయం పడమర భాగాన వున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పార్కు, లేపాక్షి నంది విగ్రహ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ ఏడాది దాదాపు వెయ్యి మందికి పైగా అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే అవకాశం వున్నందున ముందస్తుగా స్థల పరిశీలన చేసినట్టు జెసి తెలిపారు. జెసి వెంట డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, ఎంపిడిఒ నరసింహమూర్తి, సర్వేయర్ అశ్వత్థనారాయణ, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, పురావస్తుశాఖ రాము, విఆర్‌ఒ రమేష్, ఏఎస్‌ఐ సర్ఫుద్దీన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు వున్నారు.

## బీపీ, షుగర్, క్యాన్సర్ పై అవగాహన నిర్వహించిన వైద్య సిబ్బంది...!

ధర్మవరం, జూన్ 4(ప్రభాతవార్త):

పట్టణంలోని కొత్తపేటప్రాథమిక ఆరోగ్య కేంద్రప్రాంతంలోని 36వ సచివాలయం పరిధిలో ప్రపంచరక్తపోటు దినోత్సవాన్ని పురస్కరిం చుకుని బీపీ, షుగర్, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పద్మమ్మ, జిల్లా ఎపీ డిమియాలజిస్ట్ బాలాజీ నాయక్, వైద్యాధికారిణి ప్రియాంక హాజరయ్యారు.ఈ సందర్భంగా సంక్రమిత వ్యాధులు, అసంక్రిమత వ్యాదుల సర్వేని పరిశీలించి ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి వారితో చర్చించారు. అనంతరం బీపీ, షుగర్, క్యాన్సర్ పై ప్రజలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ,ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ టీచర్ల ఖాళీల పెంపు కోసం ఏడు రోజులుగా కొనసాగుతున్న ధర్నా

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల కోసం చూపించిన కేవలం 19 ఖాళీలు మాత్రమే కాకుండా 2023 జనవరిలో తాత్కాలిక పదోన్నతులు ఇచ్చిన 230 ఖాళీలు చూపించాలని ఇప్పటికే రెండు సంవత్సరాల సర్వీస్ కోల్పోయిన మాకు న్యాయం చేయాలని గత ఏడు రోజులుగా జరుగుతున్న ధర్నా ఈరోజు (బుధవారం) కొనసాగించినట్లు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తెలిపారు. పదోన్నతుల జాబితాలోని ఉపాధ్యాయులు ఓబిరెడ్డి, నరసింహులు, ఓబులేసు, చంద్రశేఖర్,మధుసూదన్, సురేష్, విజయశ్రీ, కౌసర్ భాను, శేషగిరి, లింగన్న, వెంకటేష్, పి.చంద్రశేఖర్, జిలాన్ ఖాన్, ఏ.నాగభూషణ, సూర్యనారాయణ, బాబ్జి నాయక్, సయ్యద్ అన్వర్ పాష హుసేని , ఆరిఫ్ వలి, వెంకటరాముడు, వన్నారెడ్డి, కే ఆదినారాయణ రెడ్డి తదితరులు ధర్నా శిబిరానికి వచ్చి మద్దతు ఇచ్చారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



నిరసనను కొనసాగిస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు

రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, పిఆర్‌టియు సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బ య్య, వైయస్సార్ టిప రాష్ట్ర ఉపా ధ్యక్షులు రాధాకృష్ణ రెడ్డి, పిఈటి, పిడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.సి అక్కుల ప్ప, భాగ్యరాజు, డిటి డబ్ల్యు ఏ అధ్యక్షులు వెంకటనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 నుంచి మెగా డిఎస్సీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ రిక్రూట్ మెంట్ టెస్ట్ (ఏపి మెగాడిఎస్సీ–2025) పరీక్షలు ఈ నెల 6 నుంచి 30వ తేది ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ప్రతిరోజు రెండు విడతలలో జరుగునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒకప్రకట నలో తెలిపారు. అనంతపురంలో 5 కేంద్రాలలో, తాడిపత్రిలో ఒక కేంద్రం, గుత్తిలో ఒక కేంద్రం, పుట్టపర్తిలో ఒక కేంద్రం, బెంగుళూరులో 2 కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడునన్నారు. అనంతపురం, బెంగళూరు కేంద్రాలలో మొత్తం పేపర్ల వారీగా కలిపి 45,186 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్, వైద్య సేవల కోసం ఎఎన్ఎంలను కేటాయించడం జరిగి ఒదని, పరీక్ష కేంద్రాలలో పూర్తి ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాలలోకి సెల్‌ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని, అభ్యర్థులు వారివారి హాల్ టికెట్, గుర్తింపు కార్డుతో పాటు 1:30 గంట ముందే పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల అడ్రస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే వారికి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పరీక్ష కేంద్రంలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ వారికి సమర్పించిన యెడల తప్పులను సవరించుటకు ఉన్నతాధికారులకు పంపబడునని అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి యం.ప్రసాద్‌బాబు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఉచిత సన్నబియ్యం - ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

జూన్ 12వ తేది నుంచి పునఃప్రారంభం అవుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులలో మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ఎంపిపి యోగేశ్వరి, ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఒక ఇంటిలో పిల్లలు ఎందరు పాఠశాలకు వెళ్లే వారందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని తెలిపారు. విద్యార్థులకు గతంలో పంపిణీ చేస్తున్న బియ్యం భోజనం తినడానికి ఇబ్బందిగా ఉండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు విద్యార్థులకు మంచి భోజనం అందించాలన్న ఉద్దేశ్యంతో సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇన్‌చార్జ్ ఏపిఓ దామోదర్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 11వేల జాబ్‌కార్డులు ఉండగా పనులకు వెళ్లని 2 వేల జాబ్‌కార్డులు ఇనాక్టివ్‌లో ఉన్నాయని పని అడిగిన ప్రతి ఒక్కరికీ జాబ్‌కా ర్డు ఇస్తూ ఉపాధి పనులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే దాదాపు 4వేల మంది కూలీలు పనులకు వెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేదుకు కృషజ చేస్తున్నామన్నారు. గతప్రభుత్వ హయాంలో ఉన్న ఎండియూ ఆపరే టర్ల సిస్టం తొలగించి చౌకధాన్యపు డీలర్లేనేరుగా రేషన్ పంపిణీ



మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి



హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

చేస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపిపి యోగేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అధికారులు సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటు లో ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భాస్కర్, వైస్ ఎంపిపి, పంచాయితీ రాజ్ డిఇ, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినా రాయణ, సర్పంచులు దేగల లలితమ్మ, తరిమెల రాజమోహన్‌రెడ్డి, మట్ల గొంది రమేష్, పెరవలి రాజు, వెస్ట్ నర్సాపురం వెంకట రాముడు, ఎంపిటి సిలు, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ, సూపర్‌వైజర్లు కౌశల్య, ధనలక్ష్మి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసు లు, హార్టికల్చర్ అధికారి శైలజా, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన వలీ స్వామి ఆరాధన

అనంతపురం కల్చరల్, జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నున్న రెండవ రోడ్డు చివర గల కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయము, సద్గురు వలి స్వామి ఆశ్రమములో వలి స్వామి 14వ ఆరాధన కార్యక్రమం బుధవారం రోజు ఘనంగా జరిగింది. తొలుత బుక్కరాయసముద్రపు మండలము వెంకటాపురం గ్రామంలో ఉన్న వలి స్వా మి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలో నున్న వలి స్వామి ఆశ్రమం నందు తెలకపల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వలి స్వామి చిత్రపటమునకు విశేష పూజలు నిర్వహించారు. వివిధ దేవతా మూర్తులను స్మరిస్తూ, వివిధ రకాల భజన వాయిద్యములతో భజన కార్యక్రమం నిర్వహించారు. టిసి జయచంద్ర రెడ్డి, దేవనూరు సుందరం విజయకుమార్, పిదప కొండారెడ్డి, విశ్రాంత తహసిల్దార్ పాలసముద్రము నాగరాజు, ఐనేని నాగప్రసాద్, కె.చంద్రశేఖర్ బాబు, ఈ ఆనంద్ కుమార్, శీలోల రామకృష్ణ, కేఎస్ ఎం.నాయక్, పిదప లత, కుముదమ్మ, శివమ్మ, మిద్దె చెన్నారెడ్డి, కెవి ఎస్.చలపతి రెడ్డి తదితరులతోపాటు వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, సత్సంగ మండలుల ప్రతినిధులు దాదాపు 200 మందికి పైగా పాల్గొన్నారు.

ఈ సందర్భముగా పాలసముద్రం నాగరాజు, పిదప కొండారెడ్డి వివిధ దే వ తా మూ ర్తు ల ను స్మరిస్తూ, ఆలపించిన భక్తి గీతాలు అందరినీ భక్తి పరవశ్యులను చేశాయి. తరువాత కొంతమంది భక్తు లు వల్లి స్వామితో తమకు గల అనుబం ధము ను, సాన్నిహి త్యమును సవివ రంగా తెలి యజేశారు. వలీ స్వామి భౌతికంగా లేన ప్పటికీ, తమ హృదయా లలో జరగ ని ముద్ర వేసుకున్న మహనుభావుడ న్నా రు. వలి స్వామి లేని లోటు తమకు తీరని లోట ని, తమ ఆవేదన వ్యక్తం చేశారు. మహా మంగళహారతి నిర్వ హించి, కార్యక్రమములో పాల్గొ న్న వారందరికీ లడ్డూ ప్రసాదం, వస్త్ర దానము, వలి స్వామి జీవిత విశేషాలు అను ఆధ్యాత్మిక గ్రంథము పంపిణీ చేశారు. కార్యక్రమం పూర్తి అయిన తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.





వలీ స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యాలు

# పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలను వాయిదా వేయండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

రేపటినుండి జరుగు పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలని వాయిదా వేయాలని డీఈవో ప్రసాద్ బాబుని ఎస్‌టియు సంఘం పక్షాన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రేపటి నుండి ప్రతి పాఠశాలలో రెడీనెస్ ప్రోగ్రాం నిర్వహించాలని ఉత్తర్వులు విడుదల చేసిందని తెలిపారు. కానీ ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్లలో తలమునకలై ఉన్న నేపథ్యంలో పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలని వాయిదా వేయగలరని డిమాండ్ చేశారు. ఒకవైపు పాఠశాల సహాయకుల బదిలీల కోసం వెబ్ ఆప్షన్స్, పాఠశాల సహాయకుల ప్రమోషన్ కోసం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కౌన్సిలింగ్, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ ఉన్న సందర్భంగా ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నారని తక్షణం రెడీనెస్ ప్రోగ్రాం ఉత్తర్వులను రద్దుచేసి ఉపాధ్యాయుల బదిలీలు ,ప్రమోషన్ల అనంతరం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు రాష్ట్ర రతన ప్రధాన కార్యదర్శి సూర్యుడు జిల్లా కార్యదర్శి మల్లికార్జున నగర కార్యదర్శి సురేష్ కుమార్ ఎస్టియు నాయకులు చంద్రశేఖర స్వామి కాశి విశ్వనాథ్ వెంకయ్య నాయక్ హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వేద మంత్రాలతో శ్రీ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అనంతపురం కల్చరల్, జూన్ 4 ప్రభాతవార్త

స్థానిక తపోవనంలోని శ్రీ క్షేత్రంలో 4 నుండి 6వ తేదీ వరకు నిర్వహి స్తున్న బ్రహ్మోత్సవాలు బుధవారం ధ్వజారోహణ వేద మంత్రోచ్చా రణలతో ప్రారంభించారు. ధ్వజ రోహణ కార్యక్రమంలో పూజలను నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో ధ్వజారోహణ చేశారు. కలిశా స్థాపన, సుదర్శన హోమం, గణపతి హోమం శాంతి హోమాలు నిర్వహిం చారు. సాయంత్రం విష్ణు సహస్ర పారాయణం, ఊం జల సేవ డిపోత్సవం, కోలాటాలుతో తరువాత అశ్వవాహముపై స్వామి వారు అధిరోహించి భక్తు లకు కటాక్షించారు. మహా మంగళ హారతి అనం తరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జ్వాలాపురం శ్రీకాంత్, వెంకట నారాయణ, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ క్షేత్రములో బ్రహ్మోత్సవాల వేడుకలు

## ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ కల్పించాలి

### - కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే నేతల వినతి వినతి - సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇవాల్టి నుంచే మేము జారీ చేస్తానని హామీ

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50 శాతం రాయితీ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు కలెక్టర్‌ను కలిసి వెంటనే రాయితీకి సంబంధించిన సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీయూడ బ్ల్యూజే వినతిపత్రంపై స్పందించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఇవాల్టి సాయంత్రానికి విద్యాశాఖ నుంచి మేము జారీ చేయాలని డీఈవో ప్రసాద్ బాబుకు ఆదేశాలు జారీ చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మెమో విడుదల చేస్తామని చెప్పారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రెటరీ చలపతి, కమిటీ సభ్యులు ఆక్కు లప్ప, భూమిరెడ్డి, చౌడప్ప, వెంకటరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే పర్యావరణ సదస్సుకు అనంత మేయర్‌కు అవకాశం



ఏటిపి08 : అనంతపురం మేయర్ వసీమ్

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 జూన్ 5 (గురు వారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీమ్‌కు అవకాశం దక్కింది. గురువారం ఢిల్లీ లో జరిగే సదస్సులో మేయర్ వసీమ్ పాల్గొంటున్నారు. ప్రధానంగా ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ మీద సదస్సు జరుగుతోంది. నగరాల్లో, పట్టణాల్లో నిర్వహణ లేని చెత్తాచెదారం వల్ల ఎదురయ్యే పర్యావరణ, ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో పాల్గొని వివరించానున్నారు. సమాజంలోని అన్ని రంగాలలో స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ హితాన్ని కోరే పాలనను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో సదసు లో పలు తీర్మాణాలు చేయనున్నారు. దేశ వ్యాప్తంగా 130 నగరాల్లో అనం తపురం క్రియాశీల భాగస్వామ్యం ఉంది. ఎన్‌క్యాప్ నిధులతో అనంతపురంలో చేపట్టిన పనులు వాతావరణంలో కొంత మేరకు మార్పులకు అవకాశం ఏర్పడింది.

## ఏపీలో శవం ఎక్కడ దొరికితే అక్కడ ఉంటాడు జగన్

### - మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ఎక్కడ శవం కనిపిస్తే అక్కడ వైసీపీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనిపిస్తున్నాడని, ప్రజా సమస్యలపై ఎక్కడ స్పందించిన దాఖలాలు లేవని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆరోపించారు. బుధవారం అనంతపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక సైకో మనస్తత్వం కలిగిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రౌడీ షీటర్స్‌ని పరామర్శించేందుకు ఎలా వెళ్తాడని ఆయన ప్రశ్నించారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తే ఆ రోజు పరామర్శించలేదు అని ఆరోపించారు. జగన్ ఫోటో చూసి భయపడే అంత సీన్ లేదు అని, సైకో ఫోటోలు బయట ఉండాలి అని, జగన్ ఫోటో కనిపిస్తే నడిరోడ్డు మీద పగలకొట్టాలని చెప్పామని ఆయన వెల్లడించారు. ఒక విధ్వంసకారున్ని దూరం పెట్టిన రోజు జూన్ 4, 2024 అని ఆయన వ్యాఖ్యానించారు. విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు ఏపీ అడుగులు వేస్తోంది అని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు అభిప్రాయపడ్డారు..

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి నిరసనలు గ్రాండ్ సక్సెస్

### - వెన్నుపోటు దినం పేరుతో పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు

### - కార్యకర్తల నుంచి అనూహ్యస్పందన

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బుధవారం వెన్నుపోటు దినం పేరుతో నిర్వహించిన నిరసనలు, రార్యలీలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గాల సమన్వయ కర్తలు పోటాపోటీగా ఈ నిరసన కార్యక్రమాన్ని, ర్యాలీలను సక్సెస్ చేసేందుకు గట్టిగా శ్రమించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా వెన్నుపోటు దినం పేరుతో ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలని వైసిపి రాష్ట్ర శాఖ పిలుపునివ్వడంతో ఆ మేరకు అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున సన్నాహాలు చేసుకున్నారు. ఒక్క తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దరెడ్డిని ఎల్లనూరు మండలం తిమ్మంపల్లిలో గృహ నిర్బంధం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో వెన్ను పోటు దినం నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పెద్దారెడ్డి నేతృత్వంలో నాయకులు నిర్ణయం తీసుకున్నారు. తాడిపత్రిలోకి ప్రవేశం లేనందున యాడికిలో నిరసన కార్యక్రమం చేపట్టాలని యత్నించారు. అయితే అక్కడికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లేందుకు పోలీసు అధికారులు అనుమతి ఒచకపోవడంతో యాడికిలో వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని వైసిపి కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. ఇదే విధంగా అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో అనంతపురం లో నూ, శ్రీ సత్యసాయిజిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ నేతృత్వంలో పెనుకొండలో వైసిపి కార్యకర్తలు, నాయకులు నిరసన ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మాజీ మంత్రి శింగనమల సమన్వయ కర్త డా.శైలజానాథ్ నేతృత్వంలో నార్పలలోనూ, మాజీ ఎంపి రంగయ్య నేతృత్వంలో కళ్యాణదుర్గంలోనూ, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో రాప్తాడులోనూ, మడకశిర సమన్వయ కర్త ఈరలక్కప్ప నేతృత్వంలో మడకశిరలోనూ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఉరవకొండలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో వైసిపి సమన్వయ కర్తలు, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీల్లో వైసిపి సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలు కూడా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీలో పాల్గొనడం విశేషం. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాల్లో కూటమి ప్రభుత్వం ఏడాదైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్‌సిక్స్ పథకాలను పట్టించుకోలేదని, ఇంటిదగ్గరకు వచ్చి అందించే రేషన్‌ను తీసివేశారని, చంద్రబాబుపాలన అధ్వానంగా ఉందని, కూటమి ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయని ఆరోపణలు సందించారు.

# పాఠశాల సంసిద్ధత, శిక్షణ కార్యక్రమాల్ని వాయిదా వేయాలి : ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెబ్ ఆప్షన్లు ఈ కార్యక్రమాలతో సతమతమవుతూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్న సందర్భంలో ఉపాధ్యాయులకు ఈనెల 5వ తేదీ నుండి స్కూల్ రెడీనెస్ పేరు మీదుగా ఒక కార్యక్రమము, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు మరొక కార్యక్రమం నిర్వహించడం ఉపాధ్యాయులందరికీ ఎంతో ఇబ్బందికరంగా ఉంటుందని పాఠశాల స్థాయి నుండి అనేక మంది ఉపాధ్యాయులు ప్రాథమిథ్యం చేయడం వల్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు పూర్తి అయ్యే వరకు వాయిదా వేయాలని డీఈఓ గారికి ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి రాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం చేశారు.

ఇదేవిధంగా అన్ని పాఠశాల సహాయకుల సీనియారిటీ లిస్టు నందు, ఖాళీల యందు జరిగిన పొరపాటులను వెంటనే సరిదిద్దాలని వెబ్ ఆప్షన్‌లో పెట్టుకోవ డానికి గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణ, ఏపీటీఎఫ్ నాయకులు విజయ్ కుమార్, మురళి నాగభూషణం, చిదంబరయ్య, అడవిరాజు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

# ప్రతిఒక్కరూ సేవాదృక్పదాన్ని అలవర్చుకోవాలి

### - నిరంతర ప్రజాసేవలో నిమగ్నమై బృహత్తర కార్యక్రమాలను చేపట్టే ఏకైక సంస్థ ఆర్డీటి

### - ఆర్డీటీ డైరెక్టర్ లక్ష్మినారాయణ

పామిడి, జూన్ 04 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవాదృక్పదాన్ని అలవర్చుకోవాలని ఆర్డీటి డైరెక్టర్ లక్ష్మి నారాయణ పిలుపునిచ్చారు. మండల పరిదిలోని వంకరాజుకాల్వలో రూ.20 లక్షల నిధులతో ఆర్డీటి నిర్మించిన అంగన్‌వాడి భవనాన్ని బుధవారం ఐసీడీ ఎస్‌కు అప్పగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర ప్రజాసేవలో నిమగ్నమై బృహత్తర కార్యక్రమాలను చేపట్టే ఏకైక సంస్థ ఆర్డీటి అన్నారు. కరువు బారిన పడిన అనంతపురం జిల్లాను ఆదుకోవటానికి విన్సెంట్ ఫెర్రర్ 1969లో ఆర్డీటి అనే స్వచ్చంద సంస్థను స్థాపించి సేవే మార్గం సమానత్వమే మతంగా తన సేవా కార్యక్రమాలతో నిరుపేదల జీవి తాల్లో వెలుగులు నింపిన ఆయన చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని తెలి పారు. ఆర్డీటి సంస్థ ద్వార అక్షరాస్యత, శాశ్విత గృహ నిర్మాణాలు, పాఠశా లలు, క్రీడలు, ఆసుపత్రులు, వాటర్‌షెడ్ల నిర్మాణాలను చేపడుతూ ప్రభు త్వాలతో సమాంతరంగా సేవలను అందించిన మహానుభావుడు విన్సెంట్ ఫెర్రర్ అని ఆయన మరణించిన తదనంతరం కూడా కుటుంబ సభ్యులు అన్నే ఫెర్రర్, మాంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్‌లు సేవా కార్యక్రమాలను ముం దుకు తీసుకెళ్తున్నారన్నారు. ఐసీడీఎస్ సిడిపిఓ భారతి మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. గ్రామంలో ఆసంస్థ సొంత నిధులను వెచ్చించి అంగన్‌వాడి భవనాన్ని నిర్మించి ఐసీడీ ఎస్‌కు అప్పగించటం శుభపరిణామం అన్నారు. సూపర్‌వైజర్ లక్ష్మినారా యణమ్మ మాట్లా డుతూ ఆర్డీటి సంస్థ సేవకు ప్రతిరూపంగా నిలుస్తుంద న్నారు. ఆర్డీటి నిర్మిం చి అంగన్‌వాడి భవనాన్ని ఐసీడీఎస్‌కు అప్పగిస్తున్న క్రమంలో ఆసంస్థ ప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు గ్రామస్థులు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవటంతో పండుగ వాతావరణం నెలకొ నటం గమనార్హం. ఈకార్యక్రమంలో ఆర్డీటి ఏటిఎల్ సావిత్రి, అంగన్‌వాడి కార్యకర్త ఫాతిమా, చిన్నారులు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న ఐసీడీఎస్ సిడిపిఓ భారతి,



అంగన్‌వాడి భవనంను ఐసీడీఎస్ అధికారులకు అప్పగిస్తున్న ఆర్డీటి ప్రతినిధులు

# లక్ష్మిదేవి ఆరోపణలు అవాస్తవం - జిట్టా రామ్మోహన్ యాదవ్

అనంతపురం కల్చరల్, జూన్ 4 ప్రభాతవార్త

చిట్టీల పేరుతో తాను మోసం చేశానని నగరానికి చెందిన లక్ష్మిదేవి చేస్తున్న ఆరోపణలు అవాస్తమని చిట్టీల నిర్వాహకుడు జిట్టా రామ్మోహన్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. లక్ష్మిదేవి అనే మహిళ తనకు వడ్డీ నిమిత్తం రూ.5 లక్షల డబ్బులు ఇచ్చి, వాటికి అధిక వడ్డీలు వేస్తూ తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పారు. వడ్డీలకు వడ్డీలు కడుతూ దాదాపు 17 లక్షల వరకు లక్ష్మిదేవికి, ఆమె భర్త గంగరాజుకు చెల్లించినట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. అధిక వడ్డీల పేరుతో నిత్యం తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిందని వాపోయారు. దీనిపై జిల్లా ఎస్పీకి వివరణ ఇచ్చానని తెలిపారు. అధిక వడ్డీల పేరుతో తనను ఇబ్బంది పెట్టిన అంశాన్ని పరిగణనలోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. తన చిట్టిల నిర్వహణ సక్రమంగానే జరుగుతోందని, తనపై లక్ష్మిదేవి అనవసరంగా ఆరోపణలు చేసిందన్నారు. తన గురించి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనంత నగరంలోనే తాను ఉండి అందరి డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. లక్ష్మిదేవి చెప్పిన మాటల్లో నిజం లేదని, అందరి డబ్బులు చెల్లిస్తానని ఆయన తెలిపారు.

## గుమ్మేపల్లి పంచాయితీకి నిధులు కేటాయించండి

### - గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

గత 30 సంవత్సరాల నుంచి గుమ్మేపల్లిలో ఉన్న పైప్‌లైన్ పాడైపోయిందని, తాగునీటి ఫ్లోరైడ్ సమస్య వల్ల వంద కుటు ంబాలకు తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. అలాగే గుమ్మే పల్లి, ఏకుల నాగేపల్లి గ్రామాల్లో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు గత ఐదు సంవత్సరాల నుంచి నిధులు లేక అర్ధాంతరంగా నిర్మాణాలు నిలిచిపోయాయని, గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ, ఎంపిపి యోగేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం మండల సర్వ సభ్య సమావేశంలో ఆమె గుమ్మేపల్లి పంచాయితీ అభివృద్ధి నిధులు కేటాయించాలని ఎంపిపి యోగేశ్వ రికి వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెంటనే నిధులు కేటాయించి ఆగిన పనులను పునఃప్రారంభించాలని మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిడిఓ భాస్కర్, ఎంపిపి యోగేశ్వరికి తెలియ జేశారు.



ఎంపిపి యోగేశ్వరికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచు దేగల లలితమ్మ

## బొమ్మన ఆధ్వర్యంలో నార్పల నిరసన ర్యాలీకి తరలివెళ్లిన మండల వైసిపి నేతలు

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ఎదిరించడానికి వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి నియోజక వర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ పిలుపు మేరకు బుధ వారం శింగనమల మండల మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరా మిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్‌సిపి శ్రేణులు నాయినపల్లి క్రాసింగ్‌కు చేరుకుని అటునుంచి నార్పలలో జరిగిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు బొమ్మనశ్రీ రామిరెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, గురిమూర్తి రెడ్డి, గురుగుంట్ల సర్పంచు వెంకట రాముడు, బాలరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జగన్, మల్లికార్జున రెడ్డి, దాసరి వెంకట రాముడు, శివపురం తిరుపతయ్య, శివమ్మ, ఆదిరెడ్డి, ఎన్‌వి నారాయ ణ, నాగలింగం, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చారు.



నాయినపల్లి క్రాస్ వద్ద వైసిపి నేతలు

## వైసీపీ నేత చవ్వ రాజశేఖర్ రెడ్డి చిత్తూరులో నిరసన

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వైసిపి ఇచ్చిన వెన్నుపోటు దినాన్ని పురస్కరించుకొని బుధవారం చిత్తూరు లో జరిగిన నిరసన ర్యాలీ వైసిపి చిత్తూరు జిల్లా పరిశీలకుడు చవ్వా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేసిందని చెబుతూ చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు చవ్వ రాజశేఖర్ రెడ్డితో పాటు, చిత్తూరు జిల్లా వైసిపి సమన్వయకర్త విజయానందరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## టీ.సి.వరుణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల నిర్వహణ

అనంతపురం వైద్యం జూన్ 4 ప్రభాతవా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి కర్కష ప్రభుత్వాన్ని ఇంటికి పంపి కూటమి ప్రభుత్వం ఏర్పడి సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో సంక్రాంతిని తలపించేలా ముగ్గుల పోటీలు.. దీపావళిని మరిపించేలా.. కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా ఉదయం నారాయణపురం పంచాయతీ ఏ ఎస్ ఆర్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ హాజరయ్యారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి శ్రీదేవికి రూ పదివేలు, రెండవ బహుమతి రూ. 8 వేలు, మూడవ బహుమతి భవిష్య కు రూ 5000, నాలుగో బహుమతి శ్రీవిద్య కు రూ 3000, ఐదవ బహుమతి మనీషా కు 2000, పోటీలో పాల్గొన్న 101 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందజేశారు. సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కిల్లో దీపావళిని మరిపించేలా దీపాలను వెలిగించి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా టీసీ వరుణ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుస్థిర పాలన, సమగ్ర అభివృద్ధి అందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో వైసిపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, రాపా ధనంజయ్, ఇంద్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, చోటు, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్, లాల్ స్వామి, వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శిలు ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, మంజుల, శరణ్య, నాయకులు ప్రసాద్, హిద్దు, మహేష్ యాదవ్, సోము తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో కరోనా కలకలం -నమోదైన మొదటి కేసు

అనంతపురం వైద్యం జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో కరోనా కలకలం రేపింది దేశంలో కరోనా బాధితులు పెరుగుతున్న తరుణంలో జిల్లాలో మెదటి కేసు నమోదయింది అనంతపురం నగరంలోని పాతూరు కి చెందిన ఓ మహిళ బుధవారం జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు చికిత్స కోసం రావడంతో వైద్యులు అనుమానంతో కోవిడ్ రాపిడ్ టెస్ట్ నిర్వహించగా కోవిడ్ లక్షణాలు ఉన్నాయని తేలింది. దీంతో సదరు మహిళను ఆసుపత్రిలో వైద్యం తీసుకోవాలని సూచించగా ఆమె నిరాకరించి హోం ఐసోలేషన్ లో ఉంటానని వైద్యులతో వెల్లడించి వెళ్లినట్లు తెలిసింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు హెచ్చరించాయి .

## యోగాతో శారీరక రుగ్మతలు దూరం

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ - మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు చేయాలి స్థానిక ఎమ్మెల్యే కందికుంట - యోగాసనాలు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే..

కదిరి, జూన్ 4 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాలని, యోగాసనాలతో శారీరక రుగ్మ తలు దూరం అవుతాయని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం ప్రముఖ పర్యాటక ప్రదేశం కదిరి యోగాంధ్రలో భాగంగా కదిరి శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయం దగ్గర తేరు బజారులో పర్యాటక శాఖ యోగాది నోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేత న్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అ భిషేక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లా దుతూ.. యోగాతో శారీరక రుగ్మతలు దూరం మనసు ప్రశాంతంగా, ఆరోగ్య ంగా ఉండాలంటే యోగాసనాలు వేయా లన్నా రు. ప్రతిరోజు యోగా చేసుకో వాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్ద లేదా పార్క్ వద్ద ప్రతిరోజు యోగాస నాలు వేసుకోవచ్చన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొననున్న కార్యక్రమంలో 5 లక్షల మందితో నిర్వహించనున్నట్లు వివరించారు. మే 21 వ తేదీన పుట్టపర్తి నుండి యోగా ంధ్ర ప్రారంభించడం జరిగిందని, ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తి నందు రెండు వేల మందితోయోగాసనాలు చేయించి నట్లు వివరించారు. శాసన సభ్యులు కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, మనస్సు, శ్వాస,



యోగాసనాలు చేయిస్తున్న కలెక్టర్; ఎమ్మెల్యే వెంకట ప్రసాద్




యోగాసాలనపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

వ్యాయామమే యో గా అన్నారు. అటువంటి యోగాని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరో గ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాస నాలు వేయడం ద్వారా అనేక రుగ్మ తలను దూరం చేసుకునేందుకు వీలుం టుందన్నారు. తద్వారా ఆసు పత్రులలో రోగులసంఖ్యకూడా తగ్గు ముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇన్‌స్ట్రక్టర్‌గా నారాయణ, నారా యణమూర్తి వ్యవహరించారు. మాజీ ఎమ్మెల్యే ఏం. ఎస్.పార్థసారథి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మున్సిపల్ చైర్మన్ దిల్షాదున్నిసా బహుద్దీన్, మున్సిపల్ చైర్మన్‌లు, సెగు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి, ఆర్డీవో వివి ఎస్.శర్మ, టూరిజం అధికారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్‌కే వెన్ను పోటు పొడిచిన చరిత్ర జగన్ ది

### - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ కుటుంబానికి రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్‌కే వెన్ను పోటు పొడిచిన చరిత్ర జగన్ ది, ఆ పార్టీ నేతలది మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. స్థానిక పీవీ కేకే డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వైసిపి పార్టీ చేస్తున్న వెన్నుపోటు దినంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలు కామెంట్స్ చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ దే వెన్నుపోటు పుట్టుకని దేశంలోనే అత్యంత వెన్నుపో టుదారుడు అని పేర్కొన్నారు. వెన్నుపోటుపై పేటెంట్ రైట్స్ జగన్ కుటుంబానికే సాధ్యం మైందన్నారు. వైఎస్ జగన్ చిన్నాన్న వైఎస్ వివేకా గొడ్డలి పోటుకు గురైతే గుండెపోటు అంటూ వైసిపి ఆడిన డ్రామాతో చివరకు స్వంత రక్త కుటుంబ సభ్యులైన చెల్లి, తల్లులను కూడా వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్‌ది అన్నారు.

ఏపీలో కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీసి వైసిపిని స్థాపించిన పెద్ద వెన్నుపోటు జగన్ రెడ్డి స్వంత తల్లిని ,చెల్లిని కూడా జగన్ వెన్నుపోటు పొడిచాడన్నారు. చివరకు వైసిపిలో అత్యంత కీలక నేత మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని కూడా వెన్నుపోటు పొడిచింది రాష్ట్ర ప్రజలకు తెలుస న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.3 వేలు ఉన్న పింఛన్ రూ.4వేలకు పెంచారు. ఇందుకేనా వైసిపి చేస్తున్న వెన్నుపోటు దినం అన్న క్యాంటీన్ల ద్వారా కడుపు నిండా పేదలకు మూడు పూటలా భోజనం పెడుతున్నందుకా వైసిపి చేస్తున్న వెన్నుపోటు దినం. ఇంటిలో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తున్నందుకా ఈ వైసిపి చేస్తున్న వెన్ను పోటు దినం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తు న్నందుకా ఈ వైసిపి చేస్తున్న వెన్ను పోటు దినం. ఏపీలో రాజధాని లేకుండా చేసిన చరిత్ర జగన్ రెడ్డి ప్రభుత్వానిది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లో అమరావతి రాజధాని నిర్మాణం చేస్తున్నం దుకా ఈ వైసిపి చేస్తున్న వెన్నుపోటు దినం. వైసిపి ప్రభుత్వంలో చేసిన మద్యం, ఇసుక, మైనింగ్, రేషన్ బియ్యం స్మగ్లింగ్ వ్యవహారాలు బయటకు వస్తునం దుకే వైసిపి చేస్తున్న వెన్నుపోటు రాజకీయ డ్రామా అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి వైసిపి అదినేత జగన్, ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు.



మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

## వెన్నుపోటుకు పేటెంట్ హక్కులు చంద్రబాబువే..!

### - అపద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు..! - అధికారం కోసం నోటికివచ్చినట్లు తప్పుడుకూతలు కూస్తారు..! - చంద్రబాబు పొడిచిన వెన్నుపోటుకు రాష్ట్రంలోని 4 కోట్ల జనాలు అబ్బా...అంటూ రోడ్డెక్కారు - రాప్తాడు మాజి ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి !

రాప్తాడు, జూన్ 4 ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావును వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీని చేజిక్కించుకుని అధికారంలోకి వచ్చిన రోజు...ఎన్టీఆర్ చాలా బాధపడ్డా డు. వీడు ఔరంగజేబు కంటే కూడా దుర్మార్గుడు అని బాధపడ్డాడు. స్వయంగా పిల్లను ఇచ్చిన మామ ఈ మాటలు మాట్లాడాడ్డు అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వెన్నుపోటుకు పేటెంట్ హక్కులు చంద్రబా బువే. .అపద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. అధికారం కోసం నోటికి వచ్చినట్లు తప్పుడుకూతలు కూస్తారు. ప్రతి ఎన్నికల్లోనూ కొత్తకొత్త హామీలు ఇస్తాడు. ఓడినా, గెలిచినా ఈసారి ఇచ్చిన హామీలు మళ్లీసారికి ఉండవు. గతంలో నగదు బదిలీ పథకం అంటూ ఇంటింటికీ ఏటీఎం కార్డులు పంచా డు. ఈసారి తాము అధికారంలోకి వస్తే ఒక్కో ఇంటికి అన్ని లక్షలు, ఇన్ని లక్షలు వస్తాయంటూ ఇంటింటికీ బాండ్లు, సూపర్‌సిక్స్ కార్డులు పంచారు. ఇటీవల తెలంగాణ మాజీ సిఎం కేసీఆర్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రజ లను బాధేస్తోందని ఇంత అపద్దాలు చెప్పే చంద్రబాబును ఎలా నమ్ము తారంటూ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పొడిచిన వెన్నుపోటుకు రాష్ట్రం లోని 4 కోట్ల జనాలు అబ్బా...అంటూ రోడ్డెక్కారు. జగనన్న 3 లక్షల కోట్లు జనాలకు పంచితే...చంద్రబాబు 10 లక్షల కోట్లకు హామీలు ఇచ్చాడు. 14 లక్షల కోట్లు అప్పులున్నాయి అయినా ప్రజలకు పథకాలు అందిస్తామ న్నాడు. ఇటీవల



వెన్నుపోటు కార్యక్రమంలో భాగంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న దృశ్యాలు





ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 5 లక్షల 19 వేల కోట్లు అప్పులు చేశాయన్నాడు. అంటే చంద్రబాబు మూడు రెట్లు ఎక్కువ అప్పులున్నట్లు అపద్దాలు చెప్పాడు. మరి 14 లక్షల కోట్లు అప్పులున్నా అన్ని హామీలు ఇచ్చిన పెద్ద మనిషి మరి 5 లక్షల కోట్లు అని తెలినా ఎందుకు హామీలు అమలు చేయలేదు. రాప్తాడు నియోజ కవర్గంలో ఇసుక, మట్టి, బ్రాందీ షాపులు, టమాటా మండీపై శ్రీరామ్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారా? లేదా? అని అడిగారు. సీసాకు పది రూపాయ లు, టమాటా మండీలో ఒక లోడుకు 2500 రూపాయలు, మట్టికి టిప్పరు కు 5500 రూపాయలు వసూలు చేస్తున్నారు. నసనకోట దేవాలయంలోనూ దోపిడీ చేస్తున్నారు. గతంలోనూ రైల్వే పనులు చేపట్టిన సిద్ధార్థ్ కన్‌స్ట్రక్షన్స్ కందుకూరు, జంగాలపల్లి చెరువును లూటీ చేశారు. మేము వచ్చిన తర్వాత అడ్డుకున్నాం. మేము వచ్చిన తర్వాత పేరూరు డ్యాంకు నీళ్ల తెస్తే... మీరొచ్చిన తర్వాత రిపేరీ పేరుతో డ్యాం గేట్లు పీకేసి కూర్చున్నారు. డ్యాంకు ఎగువ, దిగువ ఉన్న ఇసుకంతా కర్నాటకకు తరలిస్తున్నారు. తాటిచెర్ల నుంచి చిగిచెర్ల వరకు 85 కోట్లతో ఓ కంపెనీ పనులు చేపడుతుంటే వారితో 5 కమీషన్ డిమాండ్ చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులంతా కప్పం చెల్లించాలి. రాప్తాడులో సునీత సోదరుడు మురళీ సెటిల్‌మెంట్లు చేయాలి. అలాచేసే సెటిల్‌మెంట్ కుదరక ఇటీవల భార్యభర్తలను చంపారు. వైఎస్సార్‌సిపి జెండా వైపు నిలిచాడనే కారణంగా రామగిరి మండలంలో లింగమయ్యను క్రూరంగా చంపారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగం నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఎన్డీఏ విజయం చారిత్రాత్మకం ప్రజలంతా సుభిక్షం

### - నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పునర్మిణాం - ఎన్డీఏ పాలనకు ఏడాది జనసేనపార్టీ సంబరాలు

పామిడి, జూన్ 04 ప్రభాతవార్త

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం చారిత్రాత్మకం అని కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని జనసేనపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెర జీవన్‌కుమార్, నాయకులు కత్రిమల సుబ్బు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావటంతో పండుగ వాతావరణంలా సంబరాలను జరుపుకోవాలని జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాత్రి పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడాది జూన్ 4న ఎన్డీఏ కూటమి విజయం అందులో పవన్‌కళ్యాన్ కీలకంగా వ్యవహరించటం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చరిత్ర సృష్టించి యావత్ దేశాన్ని అబ్బురపరిచిన రోజు అన్నారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ప్రజల ఆకాంక్షలను నేరవెర్చేందుకు సంక్షేమాన్ని అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముందుకు సాగుతున్నారని తెలిపారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు ఎలాగైనా తమ ఉనికిని కాపాడుకు నేందుకు ఎన్డీఏ పాలనపై విమర్శలకు దిగుతుండటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ నేతృత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరో 30 ఏళ్ళు కొనసాగాలని ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సాదిస్తున్న ప్రగతితో ప్రజలంతా సుభిక్ష ంగా ఉండాలని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలువా లని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ సతీష్, జనసేనపార్టీ మండల ఉపాధ్యక్షులు శరత్‌బాబు, షేక్షావలి, లాలు, సూర్య, జమీ ర్, ఖాజా వలి, సంయుక్త కార్యదర్శి సురేష్, రామాంజనేయులు, వెంకట్, రవి, శీనన్న తదితరులు పాల్గొన్నారు.



శ్రీ పంచముఖ అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన జనసైనికులు

## ఒకటిన్నర సంవత్సరం తర్వాత కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి రైలును పునఃప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

### ఆర్డీటీకి న్యాయం చేయాలంటే ఢిల్లీ వెళ్లి పాదయాత్ర చేస్తావో.. మోకాలి యాత్ర చేస్తావో చెయ్యండి

కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త

రెండేళ్లుగా ఆగిపోయిన కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రైలును కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలతో గెలుపొందిన రోజున పునః ప్రారంభమైన రైలును పచ్చ జెండా ఊపి బుధవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్యకర్తల హర్షధ్వనాల ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైలును ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఆర్డిటి పరిరక్షణ పేరుతో తలారి రంగయ్య సాగిస్తున్న పాదయాత్ర పై ఘాటుగా స్పందిస్తూ ఆర్డీటీ 2021 లోనే ఎస్ సి ఆర్ ఏ రెన్యూవల్ ఆపినట్లు తెలిసినా పట్టించుకోలేదని ప్రశ్నించారు. పాదయాత్ర, చేస్తావో, మోకాలు యాత్ర చేస్తావో నీ ఇష్టమన్నారు. నిజంగా ఆర్డీటీకి మంచి చేయాలంటే వెళ్లి ఢిల్లీలో ధర్నాలు, పాదయాత్ర సూచించారు. కుటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి అత్యధికమైన సీట్లు అందించిన రోజున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దేశం మొత్తం మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో కలసి నిధులు తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు అభి వృద్ధి చేస్తున్నారని. వెన్నుపో టు దినం వైసీపీదేనని అన్నా రు. ఒకవైపు చెల్లికి, తల్లికి వెన్ను పోటు పొడిచి, తరిమేసి కుటుంబానికి పెద్ద వెన్నుపోటు పొడిచారని. చిన్నాన్నకి గొడ్డలి పోటుతో వెన్ను పోటు పొడిచిన జగన్, తెలుగుదేశం పార్టీ కుట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంద న్నారు.. ఇప్పటికి కొన్ని హామీలు అంలు చేసిన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, రైతు భరోసా వచ్చే నెలలో ప్రారంభించనున్నారని, ఈ ఏడాది అన్ని హామీలు అమలు అవుతాయన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేయాలి. రాష్ట్రం విధ్వం సానికి గురైంది కాబట్టి కూటమి ప్రభుత్వం విడిపోకుండా అభివృద్ధి కోసం కలసి పనిచేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

## పేరూరు జలాశయానికి నీరందించే పనులు వెంటనే పునః ప్రారంభించాలి

### - భూసేకరణ, పరిహారంకు సంబంధించిన విషయాలు ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడుతాం - హంద్రీనీవా అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే పరిటాల సునీత - పరిటాల శ్రీరామ్‌తో కలిసి హంద్రీనీవా కాలువ లైనింగ్ తదితర అంశాలపై చర్చ - అన్ని చెరువులకు నీరందేలా తూములు ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు అప్పర్ పెన్నార్ (పరిటాల రవీంద్ర సాగునీటి పథకం) జలాశయానికి నీరందించే పనులు పునఃప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని హంద్రీనీవా అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాల యంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి హంద్రీనీవా అధికారులతో సమావేశమయ్యారు. హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరం దించే పనులు కొంత వరకు జరిగాయని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అవి ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. అప్పట్లో భూసేకరణ జరిగిందని.. ఇంకా రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ చేయా ల్సి ఉందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరులశాఖ మంత్రి దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లామని.. దీనిపై ప్రస్తు త పరిస్థితి గురించి మీరు నివేదికలు పంపాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, భూములకు ఎంత వరకు పరిహారం ఇవ్వాలన్న దానిపై నివేదిక ఇవ్వాలన్నా రు. త్వరలోనే ఆర్థిక మంత్రిని కలిసి పరిహారం వచ్చేలా చూస్తా మన్నారు.





అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విధంగా తూములు, కాలువపై రైతులకు అనుకూలంగా బ్రిడ్జిలు ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్దేశిత చెరువులన్నింటికీ నీరందించేలా తూములు ఏర్పాటు చేసినట్టు, బ్రిడ్జిలు కూడా నిర్మిస్తామని అధికారులు వివరించారు. మరో రెండు చెరువులకు కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పగా.. వాటికి కూడా త్వరలోనే తూములు ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. త్వరితగతిన పేరూరు జలాశయంకు సంబ ంధించిన నివేదికలు పంపి జలాశయంకు నీరందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ అధికారులకు సూచించారు.

## వెన్నుపోటుదారుని గ్యాంగ్ మొత్తం బయటకొచ్చింది

### - దొంగే దొంగ అన్నట్టుగా ఉంది వైసీపీ వ్యవహారం - హామీల పేరుతో ప్రజలను వంచించారు కాబట్టే 11 సీట్లకు పరిమితమయ్యారు - వైసిపికి ఏడాది క్రితమే బుద్ధి చెప్పినా వారింకా మాలేరదన్న దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త

ఏపిలో వెన్నుపోటుదారుని గ్యాంగ్ మొత్తం ఒక్కసారి బయటకొచ్చిందని, వైసిపి నాయకులనుద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా వారు చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది జగన్‌రెడ్డి వ్యవహారం అంటూ విరుచుకపడ్డారు. ప్రజల తీర్పును చూసి జగన్‌కు మైండ్ బ్లాక్ అయి ఏడాది కాలంగా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. జగన్‌రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు, కత్తిపోటు దారుడు మరెవరూ వుండరన్నారు. వాటికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఎద్దేవా చేశారు. తల్లిని చెల్లిని తరిమేసి బాబాయిని ఏం చేశాడో అందరూ చూశారన్నారు. ఆయనకు విలువల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. మీరు అరచకాలు మోసం చూస్తే ప్రజలు గతంలో ఎప్పుడూ లేని విధంగా తీర్పునిచ్చారన్నారు. కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు గెలిచిందని, మీరు కేవలం 6 శాతం సీట్లు గెలిచిన విషయం మర్చిపో యారా అంటూ నిలదీశారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసిపిని భూస్థాపితం చేయాలనే ప్రజలు ఇలాంటి తీర్పునిచ్చారన్నారు. ఈ సంవత్సర కాలంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు ప్రజల మన్ననలు పొందామ న్నారు. కేంద్ర ప్రభుత్వం మోదీ సహకారంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నా యన్నారు. ఇప్పటికే 70శాతం హామీలు నెరవేర్చామని అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి కూడా త్వరలోనే అమలవుతాయన్నారు. రౌడీ షీటర్లను, గంజాయి స్మగ్లర్లను పోలీసులు దండిస్తే వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లారంటే ఆయన మనస్తత్వం ఎలాంటిదో అందరికీ అర్థమవుతోందన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా వుండటం కానీ, అభివృద్ధి వైపు పయనించడం జగన్‌కు ఇష్టం వుండదని అందుకే ఇలా ఏదో ఒక హడావిడి చేస్తుంటారన్నారు. ఇప్పటికైనా వైసిపి తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే ఆ పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## ప్రజాస్వామ్యబద్ధ నిరసనకు ఇన్ని అడ్డంకులా..!

### ః అసాంఘిక శక్తుల అడ్డాగా, దౌర్జన్యాలకు పురిటిగడ్డగా మారిన తాడిపత్రి ః వైకాపా రాష్ట్ర ఎస్సీ విభాగపు అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు ధ్వజం

తాడిపత్రి, జూన్ 4, ప్రభాతవార్తః అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజక వర్గం అసాంఘిక శక్తులకు అడ్డాగా, దౌర్జన్యా లకు పురిటి గడ్డగా, తాడిపత్రి అంటే ప్రత్యేక రాజ్యాంగంతో నిర్మించిన ప్రదేశంగా మారిం దని, జేసీ ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ పూర్తిగా అప్రజాస్వా మికంగా వ్యవహరిస్తోందని వైకాపా రాష్ట్ర ఎస్సీ విభాగపు అధ్యక్షులు, ప్రకాశం జిల్లా సంతనూతలపాడు వైకాపా మాజీ ఎమ్మెల్యే తాలతోటి జయరత్న సుధాకర్ బాబు విమర్శించారు. తాడిపత్రి నియోజక వర్గంలోని యాడికిలో బుధవారం నిర్వహించిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమానికి ఆయన ప్రత్యేకంగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా తమ పార్టీకి చెందిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గృహనిర్బంధం చేశారని, ఆయనను ఎందుకు నిర్బంధించారో అనే దానికి సమాధానం చెప్పేవారే కరవయ్యారని, ఇక్కడి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న తమ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా రావడానికి కూడా మాజీ ఎమ్మెల్యే కుమారుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని అనుమతించ కుండా పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తాడిపత్రిలో రౌడీయిజం, గూండాయి జం చేస్తూ సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, చంద్రబాబు నాయుడు కుమా రుడు రెడ్‌బుక్ రాజ్యాంగం అంటుంటే తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి రాజ్యాంగం నడుస్తోందని ఆయన విమర్శించారు. ఇది ఎళ్లకాలం సాగదని, తాము గత మున్సిపల్ ఎన్నికల్లో ఇలాగే దౌర్జన్యాలు చేసి ఉంటే మీరు ము న్సిపల్ చైర్మన్ అయ్యుండేవారా అని, ఖచ్చితంగా అయ్యేవారు కాదని, ఆ విషయాన్ని మీరే స్వయంగా ఒప్పుకున్నారని ఆయన అన్నారు. ఈ రోజున మీరు మున్సిపల్ చైర్మన్ గిరిని అడ్డం పెట్టుకొని వైకాపా నాయకులు కట్టుకున్న ఇళ్లను కూల్చడం సరికాదని, రాబోయేది వైకాపా ప్రభుత్వమేనని, పేద ప్రజలు ఇప్పటికే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ఆశిస్తు న్నారని ఆయన అన్నారు. మీకు దమ్ము ధైర్యముంటే తాడిపత్రిలో సూప ర్ సిక్స్‌పథకాలను అమలు చేసి చూపించాలని, సమావేశాల్లో మీ నాయకుడు చంద్రబాబుకు చెప్పండని ఆయన సవాల్ విసిరారు. జమిలీ ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు, 2029 ఎన్నికల్లో ఏ ఎన్నికలు వచ్చినా ముఖ్యమంత్రి అయ్యేది వైయస్ జగన్‌మోహన్‌రెడ్డేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర భంగా ఆంక్షల మధ్యన ఆలస్యంగా కార్యకర్తలను కలుసుకున్న పెద్దారెడ్డి తన యుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కార్యకర్తలనుద్దేశించి మాట్లా డారు. హైకోర్టు నుంచి అనుమతి తెచ్చుకుంటే తాడిపత్రిలో ప్రవేశం చడానికి సహకరిస్తామని చెప్పిన పోలీసులు ఇప్పుడు ఆంక్షలు పెడుతూ అడ్డుకుం టున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామబద్ధంగా నిరసన తెలుపుతుంటే కూడా అడ్డుకోవడం రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శనమని తెలిపారు.



వెన్నుపోటు దినంలో పాల్గొన్న వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు



తాడిపత్రి పరిస్థితులపై స్పందించిన సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు



పోలీసుల ఆంక్షలపై స్పందించిన కేతిరెడ్డి హర్ష వర్ధన్‌రెడ్డి

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త

గురువారం నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలం పంపనూరు వద్దనున్న నగరవనంలో ఈనెల 5వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా కార్యక్రమం కోసం ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. మంచి స్ఫూర్తితో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నగరం, పట్టణ ప్రాంతాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతోందని, మొక్కలు నాటిన తర్వాత వాటిని సంరక్షించేలా ఒక్కో మొక్కను ఒకరికి దత్తత ఇవ్వాలని, వారి చేత మొక్కలను సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. మొక్కలను నాటిన తర్వాత దానిని జియో ట్యాగ్ చేయాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ గురుప్రభాకర్, డ్వామా పిడి సలీంబాషా, డిపిఓ నాగరాజునాయుడు, జెడ్‌పి సిఇఒ రామసుబ్బయ్య, డిసిఓ అరుణ కుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, నగర పాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ మునిప్రసాద్, నగరపాలక సంస్థ ఇఇ షాకీర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యేకు తృటిలో తప్పిన ప్రమాదం - బాగేపల్లి వద్ద ఎమ్మెల్యే కారు ట్రాక్టర్ ఢీ

కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త :

కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అనిల్ నేను సురేందర్ బాబుకు బాగేపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రుటిలో తప్పించుకున్నారు. బెంగళూరు నుండి అనంతపురం వస్తుండగా బాగేపల్లి వద్ద ట్రాక్టర్ దూసుకురావడంతో ఎమ్మెల్యే కారు ట్రాక్టర్లు ఢీకొంది. కారు ముందు భాగం నుజ్జు కాగా ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదము లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడ్డారు. దేవుని దీవెనలతో పాటు తనను అమితంగా అభిమానించే కళ్యాణదుర్గం ప్రజల ఆశీస్సులే తనను రక్షించాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.